# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 15 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 6


## మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం

### భీమ్ సేన ఫౌండేషన్



రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఎస్సీ కాలని చౌరస్తా వద్ద భీమ్ సేవ పౌండేషన్ ..మిగతా 2లో

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా

# 135 యూనిట్ల రక్తసేకరణ

### రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం..

### జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14.** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగింది. అని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు,ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు,జమీల్ హైమాద్,శివాజీ లకు తలసేమియా పురస్కారాలను అందజేసి సన్మానించడం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించడమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామి,ఎస్సై వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ ..మిగతా 2లో



### బీఆర్ఎస్ రజతోత్సవ సభను

## జయప్రదం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

2



## గజ్జలమ్మ జాతర ఉత్సవాలు!

### రథోత్సవం ఎడ్లబండ్ల ఊరేగింపు!

బీర్కూర్ ప్రజా జ్యోతి బాన్సువాడ ఆర్ సి. కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం కేంద్రంలో గజాలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గజాలమ్మ జాతర పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాగా ఈ సంవత్సరం అంగరాగ వైభవంగా రథోత్సవం మరియు ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామరాములు, నాయకులు మేకల విట్టల్, సానేపు గంగారం, అవారీ గంగారం ,బసవరాజు పటేల్, మాజీ ఎంపీపీ రఘు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి లో లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభకు నాగిరెడ్డిపేట్ మండలం నుండి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీసంఖ్యలో తరలిరావాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రాంప్రతాప్ థియేటర్ లో పార్టీ నాయకులతో,కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కేసీఆర్ సారథ్యంలో నిర్వహించే ఈ సభకు పెద్ద సంఖ్యలో. స్వచ్ఛందంగా శ్రేణులు తరలిరావాలని సూచించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై, ఉద్యమ కార్యాచరణకు కేసీఆర్ దిశానిర్ధేశం చేయనున్నట్లు తెలిపారు. సభకు తరలివెళ్లేందుకు నియోజకవర్గం నుంచి 35వేలకుపైగా పార్టీ అభిమానులను తరలిరావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా,ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చలేదని, గతంలో మాజీ సీఎం కేసీఆర్ హయాంలో రైతులను రాజులను చేస్తే, ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులను నట్టేట ముంచిందని ఆరోపించారు.నాడు తెలంగాణకోసం ప్రత్యేక ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నేత కేసీఆర్ అని ,రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని విధాలా మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేసారు.గతంలో ప్రాంతీయ పార్టీకి లేని చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందని,25 ఏండ్ల పార్టీ చరిత్రలో 14 ఏండ్లు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు.ఉద్యమ నేతనే సీఎంగా పదేండ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి దేశానికే రోల్‌మోడల్ చేశాడన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,వివిధ గ్రామా మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,నాయకులు దుర్గారెడ్డి,వంశీ గౌడ్,యాదగిరి,శ్రీనివాస్ గౌడ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి...**

వారి ఆధ్వర్యంలో వారి సొంత డబ్బులు వేసుకొని మిని వాటర్ ట్యాంక్ నిర్మించడం జరిగింది. దీన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లావణ్య చేతుల మీద గా ప్రారంభించడం జరిగింది.దీనికి సహకరించిన వారు కుశంగి రాజానర్సు మాజీ సర్పంచ్ ఫౌండేషన్ సభ్యులు శగా నవీన్ , కరోళ్ల సతీష్, దప్పు రాజనర్సు,కరోళ్ల రాజేందర్,శగా చిన్న నరేష్ ,తిరంకపేట లింగం, శగా మహేష్ కుశంగి నవీన్ ఎర్రసు బాలరాజు,దేమె రఘు కుంటోళ్ల ప్రసాద్ , దేమే రాజకుమార్, కరోళ్ల భాస్కర్, దేమే రాజశేఖర్ .శగా పెద్ద నరేష్ కరికే భాస్కర్ , కర్రోళ్ల రాజానర్సు ఎర్రసు రవి కర్రోళ్ల దినేష్ ,శగా సతీష్, దేమే శివ కుమార్,కర్రోల్ల శివ రాజు, దప్పు స్వామి ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు యువతకు సంఘ సభ్యులకు మా భీమ్ సేన ఫౌండేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా

# 135 యూనిట్ల రక్తసేకరణ

**మొదటి పేజీ తరువాయి...**



చైర్మన్ కపిల్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఒక మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని ఇప్పటివరకు ఎక్కడ సేకరించడం జరగలేదని అలాంటి గొప్ప సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన వారందరికీ,జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరానికి జ్యూస్ బాటిల్లను అందజేసిన వాటర్ బాటిల్ లను అందజేసిన ముస్త్యాల రమేష్ సార్ మరియు ఐవిఎఫ్ కల్చరల్ విభాగం డివిజన్ చైర్మన్ వందనపు శైలేందర్,ఏంఎన్సి డిప్యూటీ మేనేజర్ చింతల సరిత కు ప్రత్యేక కృతజ్ఞతలు నిర్వాహకులు తెలియజేశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నాలుగు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని, భారతదేశంలోనే తలసేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కూడా కామారెడ్డి జిల్లాకి దక్కిందని దీనికి గాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా చోటు తగ్గించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్,అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ,మాజీ సర్పంచ్ సంజీవులు,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కొంగల వెంకటి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మండల చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి,సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,యూత్ సబ్యులు చిరంజీవి, మహిపాల్,సంతోష్,సంజీవులు,సురేష్,రవి,టిఎన్ జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం,డిటిఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్,కార్యదర్శి దేవ్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ మేధావికి ఘన నివాళి

## తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కామిని సుదర్శన్ నేత



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14.** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో, బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, తదితర.ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆ తర్వాత జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కామిని సుదర్శన్ నేత మాట్లాడుతు కొందరు అంబేద్కర్ ను కొన్ని వర్గాల కే పరిమితం చేస్తున్నారు అని, కాని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో ఎన్నో రకాల సంస్కృతి సంప్రదాయాలు కల్గిన మన సమాజం లోని అందరి హక్కుల కోసం భారత రాజ్యాంగం రాశారు అన్నారు. మహిళా సాధికారత కోరకు కృషి చేశారు అని, మహిళలకు సమాన అవకాశాలు,హక్కుల కోసం, హిందు కొడ్ బిల్లు కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అందరి వారు అని అన్నారు.



# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14.** భీంరావ్ రాంజీ అంబేద్కర్ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ ఆదేశాల ప్రకారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ శ్రీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్. ఈ సందర్భంగా ఏఎస్పీ కె నరసింహ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి, సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం అని, ఆ మహానీయులను స్మరిస్తూ మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అనంతరం ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ యువత అంబేద్కర్ జీవితం, బోధనల నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, ఇన్స్పెక్టర్ జార్జ్, ఆర్.ఐ. కృష్ణ, ఆర్ఎస్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి గ్రామంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో,విగ్రహ దాత జితేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి దళిత నాయకులు,ప్రజా ప్రతినిధులతో కలిసి పూలదండలు వేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో వారు మాట్లాడుతూ అంబేద్క ర్ నేటి యువతరానికి ఆదర్శమని, ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిదికేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ చూపిన అభ్యుదయ అడుగుజాడల్లో అందరూ నడచి చైతన్యవంతులు కావాలని, దానికి ముఖ్య ఆయుధం విద్యనే అని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈ గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. విగ్రహాలు పెట్టడం కాదు.ఆయన చూపిన బాటలో పయనించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని తెలిపారు. అణచివేత, చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షుడు బాబురావు,సంఘ సభ్యులు సంతోష్ కుమార్,పెద్ది మేషక్,తలారి మహేందర్,గునుకుల అశోక్,గునుకుల ప్రదీప్,పెద్ది రాఘవులు,గునుకుల ప్రసాద్,పాత వెంకటి,వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్ నిజామాబాద్ రూరల్ కాలూర్ గ్రామంలో జై బాపు జై భీమ్ జై సమిధన్ అనే నినాదం తో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన వంటి పాదయాత్రలో భాగంగా ఈరోజు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారిని మర్యాదపూర్వ కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి గారు నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరీ వినోద్ జిల్లా యువ నాయకులు అమ్మాజీ నరేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నట్ట తిరుపతి బబ్లు మరియు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి న్యూస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు పర్యాటక రంగంలో తెలంగాణ ని అగ్రగామిగా నిలిపేందుకు ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు వద్ద మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి మరియు పార్క్ నిర్మాణాన్ని కోసం 3 కోట్ల నిధులు కేటాయించడం జరిగింది. ఈ నిధులను మంజూరు చేసినందుకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,పర్యాటక శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావు గారికి ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో గల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో పోచారం గ్రామం నుంచి గోపాల్ పేట్ గ్రామం వరకు బైక్ ర్యాలీని సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఈ ర్యాలీలో అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంలో పాదయాత్ర చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఈ సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడుతు వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. రాజ్యాంగం మనకి ఇచ్చిన హక్కుల వలనే దేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, రాజ్యాంగం లేకపోతే మన బతుకులు మారేవి కావని ఈ రాజ్యాంగంను దేశానికి అందరికి అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు మిద్దె బాబురావు, సంఘ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ సంఘ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంతి హైస్కూల్‌కు చెందిన పదిమంది విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అవార్డులు







బిందు కె-సాట్ (ఫస్ట్ ప్లేస్)
అద్విత కె-సాట్ (థర్డ్ ప్లేస్)
శ్రీయాన్ని ఆర్ఎంఎం (ఫస్ట్ ప్లేస్)
విజయ్ ఆర్ఎంఎం (సెకండ్ ప్లేస్)
జతిన్ ఆర్ఎంఎం (సెకండ్ ప్లేస్)
లక్ష్మీరాజ్ ఆర్ఎంఎం (ఫస్ట్ ప్లేస్)
స్వజిత్ ఆర్ఎంఎం (ఫస్ట్ ప్లేస్)
అన్విక ఆర్ఎస్ఎం (సెకండ్ ప్లేస్)
వైష్విక బి-మాట్ (ఫస్ట్ ప్లేస్)

రుహాన్స్ టీ-ఎట్ (సెకండ్ ప్లేస్) ఆయా విభాగాల్లో అవార్డులు సాధించారు. ఈ కార్యక్రమంలో కాంతి హై స్కూల్ డైరెక్టర్ శశాంక్ గారిని యంగ్ ఎడ్యుప్రేనర్ గా గుర్తిస్తూ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శశాంక్ మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిస్తూ అవార్డులు గెలుచుకోవడం ఎంతో గర్వకారణమని ఐఐటి మరియు ఒలంపియాడ్ లను మొదలుపెట్టిన చాలా తక్కువ సమయంలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటడం చాలా గర్వకారణమని, లందరూ ఇంకెంతో ప్రగతి సాధించి, ఎన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. దీనికి ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు, విద్యను బోధించిన టీచర్లకు అభినందనలు తెలిపారు. యంగ్ ఎడ్యుప్రేనర్ అవార్డు తమపై ఉన్న బాధ్యతను మరింత పెంచుతాయని, విద్యార్థుల అభివృద్ధి మరియు విజయాలే లక్ష్యంగా పనిచేస్తామని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎప్పుడూ ముందుంటామని తెలిపారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి నిర్వహించిన తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్



ఆర్మూర్ నియోజకవర్గం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ని ఆర్మూర్ నియోజకవర్గం పేరు నందు అబ్బగోని అశోక్ గౌడ్, ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అబ్బగొని అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం రచించి బడుగు బలహీన వర్గాల జీవితాలను తీర్చిదిద్దారని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. అంబేద్కర్ గారు ఓటు హక్కు ప్రతి పౌరుడికి కల్పించి తన ఓటును తన ఇష్టమైన నాయకుడికి వేసుకునే విధంగా అవకాశాన్ని కల్పించారని దానివలన వార్డు మెంబర్ నుంచి ముఖ్యమంత్రి దాకా అంబేద్కర్ గారు రాజ్యాంగం ప్రకారం అమలు పరచాలని, దీనిని ప్రజలు ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోకుండా ఆయుధంగా వాడుకోవాలని ఓటు వేసేటప్పుడు దానికి ఒక పర్ధ కూడా కట్టారని అబ్బగోని అశోక్ గౌడ్ తెలియజేశారు. అంబేద్కర్ గారు ఏ ఒక్క కులానికి చెందిన నాయకుడు కాదని, కుల మత లకు అతీతంగా భారత రాజ్యాంగం రచించారని అందరి నాయకుడని గొప్ప బహుజన పితామహుడు అని అబ్బగోని అశోక్ గౌడ్ కొనియాడారు. అదేవిధంగా అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగం ప్రకారం పెత్తందారుల వ్యవస్థ రద్దు చేయాలని రచించారని తెలియజేశారు. ఇప్పటికీ ఇంకా వీడీసీ వ్యవస్థ చాలా చోట్ల కొనసాగుతుందని దానిని పూర్తిగా నిర్మూలించే విధంగా ప్రభుత్వం చేపట్టాలని అబ్బగోని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. తాళ్ల రాంపూర్ ఘటనలో మళ్లీ రెండు రోజుల క్రితం దాదాపు 150 ఈత, తాటి చెట్లను వీడిసి నాయకులు కొందరు తగలబెట్టారని వెంటనే వారిపై చర్య తీసుకొని పిడి యాక్టు కింద కేసు నమోదు చేయాలని అబ్బ గోని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక ఈత చెట్టు తాటి చెట్టు కాల బెట్టిన దానికి బదులు నిందితులతో దాదాపు వెయ్యి ఈత తాటి చెట్లను నాటించాలని అబ్బగోని అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. ఇంతవరకు తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులను బహిష్కరించిన వీడీసీ లను రిమాండ్ కు పంపకపోవడం పట్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే దీనిపై నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గారు, సిపి గారు, ఎక్సైజ్ శాఖ సూపరింటెంట్ , ఆర్మూర్ ఏసిపి స్పందించి వెంటనే తగిన చర్య తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూరి నీడ దశరథ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు ఎలుక జీవన్ గౌడ్



## అందరివాడు.. అంబేద్కర్

**రుద్రూర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి):** రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు రుద్రూర్ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు అని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని దళిత జాతుల ఉన్నతికి అంకితం చేసిన మహనీయుడు అని గుర్తు చేసుకున్నారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. స్వతంత్ర సమానత్వం ప్రాతిపాదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆశయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి డాక్టర్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, గంగలి రాములు, అల్లావుద్దీన్, అత్కురి మహేష్, శానం సాయిలు (బుజ్జి), ఆసం రాము, శానం కపిల్, ఆర్. సాయిలు, రామసాని సాయిరాం, మెట్టు శివ, దొండ నవీన్, సాయిరాం, దొండ సవేష్, వసంతరావు, జజ్జరి నాగనాథ్, అత్కురి పాపయ్య, శానం శ్రీకాంత్, గ్రామస్తులు మహిళలు తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లాలో దొంగల బీభత్సం



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14** కామారెడ్డి జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసుల వివరాల ప్రకారం కృష్ణపరివార్లో ఉండే రవి ఈనెల 9న విదేశీయాత్రకు వెళ్లాడు శనివారం మధ్యాహ్నం అతని భార్య, కొడుకు ఇంటి తాళం వేసి ఊరేళ్లారు. ఆదివారం ఇంటికి తిరిగి రాగా ఇంటి తాళాలు పగలగొట్టి కనిపించాయి. బీరువాలోని బంగారు నగలు, ఇంటి బయట ఉంచిన కారును ఎత్తుకెళ్లారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# కులాలు కుళ్లను కడిగేద్దాం అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం: ఏబీవీపీ



**ప్రజాజ్యోతి న్యూస్ నిజామాబాదు రూరల్** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైట్ వద్ద అంబేద్కర్ గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైట్ వద్ద స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ (%ాఖీణ%) ఆధ్వర్యంలో స్వచ్ఛ క్యాంపస్ నిర్వహించి అక్కడ ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బి.శివ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల పట్ల మరియు అలాగే బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి మరియు అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తి అన్నారు.ప్రపంచంలో ఈ దేశ గొప్పతనాన్ని మన భారతీయతను చాటిన గొప్ప వ్యక్తి అని అన్నారు, అలాగే అంబేద్కర్ గారు ఒక గొప్ప జాతీయవాది వారు నేను నా దేశం ఈ రెండిటిలో ఈ దేశమే నాకు ముఖ్యమైనది అన్న ఒక మహనీయుడు అని అన్నారు మరియు అలాగే భారతదేశం అంతా ఐక్యంగా ఉండాలని భరతమాత సేవలో దేశ పౌరులంతా ఉండి ఈ దేశాన్ని విశ్వ గురు స్థానంలో ఉంచాలనుకున్న గొప్ప జాతీయవాది అని అన్నారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమృత చారి మాట్లాడుతూ విద్యార్థులంతా అంబేద్కర్ గారి స్ఫూర్తితో సంఘవిద్రోహశక్తులకు మరియు దేశ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని మరియు అలాగే విద్యార్థులంతా అంబేద్కర్ లాగా జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ , యూనివర్సిటీ జాయింట్ సెక్రెటరీ సమీర్ అక్షయ్ అజయ్,యూనివర్సిటీ %ాఖీణ% కన్వీనర్ హరినాథ్ రెడ్డి, మరియు ఏబీవీపీ నాయకులు లెనిన్ పృధ్వి మనోజ్ సాయినాథ్ మహర్షి నాగరాజు అశోక్ శివ వెంకటేష్ రాకేష్ పవన్ నెహ్రూ అశోక్ నవీన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకై, కుల నిర్మూలనకై ఉద్యమిద్దాం!

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ రక్షణకై, కుల నిర్మూలనకై, పోరాడుదామని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు, అఖిల్, రవి గౌడ్, కాశీరాం, రాజ గంగారం, రామ్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి లో విగ్రహానికి అంబేద్కర్ సంఘం పెద్దమనుషులు అశోక్, పర్స సాయిలు,మాజీ సర్పంచ్ రవి గౌడ్, కౌన్సిలర్ రాము, మాజీ ఎంపిటిసి కాశీరాం, మాజీ ఎంపీటీసీ రాజగంగారం, అంబేద్కర్ సంఘం నాయకులు సుద్దపల్లి అఖిల్, వీడిసిపెద్దమనిషి శ్యామ్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో కుల సమస్య నేటికీ పట్టిపీడిస్తోందని ఆయన అన్నారు. ప్రాచీన భారత సమాజంలో సుమారు 6,732 కులాలు ఉండేవని చరిత్రకారులు చెబుతున్నారు. నేడు దేశంలో 3 వేల కులాలు 25 వేల ఉపకులాలు ఉన్నాయని, ఈ నిచ్చులమెట్ల కుల వ్యవస్థ వల్ల దేశంలోని దళితులు, బహుజనులు అనేక అవమానాలకు గురి చేయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మనుధర్మ శాస్త్రం బ్రాహ్మణవాదానికి పట్టాభిషేకం చేసిందని ఆయన తెలిపారు ."వేదాల్లో ఏముందని చదివితే బ్రాహ్మణ, క్షత్రియ ,వైశ్య, శూద్ర" వర్గాలుగా విభజించి మనుషుల మధ్య గీత విధించాలని ఆయన అన్నారు. మను ధర్మశాస్త్రం భారత సమాజంపై ఆధ్యాత్మిక ,కర్మ సిద్ధాంతాన్ని బలవంతంగా రుద్దారని ఆయన తెలిపారు. అందువల్లే భారతావనిలో అసమానతలు పెరిగి, కులాల పేరుతో ప్రజలు విభజించబడి వివక్షతకు గురి చేయబడుతున్నారని ఆయన తెలిపారు."కులం అంటే కుళ్ళు రా. మతం అంటే మత్తు రా. కుల మతాల ఎత్తురా దోపిడోళ్ల జిత్తురా" అని ఓ మేధావి చెప్పిన మాటే అక్షరాల సత్యమని నేడు నిర్ధారణ అయిందని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని లిఖించుకున్నప్పటికీ నేటికీ దేశంలో విద్య, వైద్యం పేదలకు అందని ద్రాక్ష పండులాగే తయారైందని ఆయన అన్నారు. పాలకులు ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించకుండా, ఆకర్షణీయమైన పథకాల పేరుతో ప్రజలను ఓట్లు గాసే చెట్లుగా మార్చుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగంలో ఇవ్వబడిన ఓటు అనే వజ్రాయుధాన్ని భారతదేశ భవిష్యత్తు నిర్మాణం కోసం ఉపయోగించాలని, తమ బతుకులు మార్చుకోవడం కోసం వినియోగించుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పాడని ఆయన తెలిపారు. ప్రజా సంపదను కొల్లగొట్టే స్వార్థపరులకు తగిన బుద్ధి, చెప్పి , భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని వారన్నారు. దేశంలో బడుగు వర్గాలు ఏకమైమెరుగైన సమాజం కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేసి శక్తులకు తగిన గుణపాఠం నేర్పించి, ప్రజాస్వామ్మిక హక్కుల రక్షణ కోసం ఉద్యమించడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అవుతోందని వారు అన్నారు. కుల నిర్మూలన కోసం కులాంతర పెళ్లిలను ప్రోత్సహించాలని అంబేద్కర్ మాటను ఆచరణలో పెట్టాలని దాసు తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం కోసం శ్రమ దోపిడీ లేని ఆధునిక భారత సమాజం కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు చిన్న గంగాధర్, పర్ససంజీవ్, సవిన్, గణేష్, మాణిక్యం, సిరిపురం రాజు, సుశాంత్, దినేష్, పర్స పద్మారావు,చరణ్, అయ్యేడి.సురేష్, అరుణ్ , ఆర్ఎంపి శ్రీను, వీడిసి పెద్దమనుషులు పోచంపాడు శ్రీనివాస్, సాయిరెడ్డి, పర్స శ్రీనివాస్, రాజన్న, వివిధ పార్టీల నాయకులు శ్యామ్ గౌడ్, తవన్న, శివాజీ, లోకేష్, ప్రవీణ్, పి.గంగాధర్, బాబురావు, సత్యం, మోహన్, గిరి, నరేష్, అజయ్,తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ ప్రజా కళాకారులు రంజిత్, డప్పు చిట్టిబాబు పాల్గొని పాటలు అమితంగా ఆకట్టుకున్నాయి.




## రెండు ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**ఎల్లారెడ్డి ఏప్రిల్- 14 (ప్రజా జ్యోతి)** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ సిబ్బంది తో కలిసి పట్టుకున్నారు. ఎల్లారెడ్డి మండల పరిధిలో సోమవారం అర్ధరాత్రి పోసాన్ పల్లి గ్రామ శివారు వాగులో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ లను పోలీసులకు సమాచారం అందింది. నమ్మదగిన సమాచారం మేరకు అడవిలింగల్ గెట్ సమీపంలో పోలీసులు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సంబందించిన డ్రైవర్ లను విచారించారు. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన మార్గం రాంజీ, అడవిలింగల్ గ్రామానికి చెందిన ఆదిల్ గుర్తించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## సదాశివ నగర్ రామాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

**సదాశివ నగర్ ఏప్రిల్ 14 (ప్రజాజ్యోతి)** సదాశివ నగర్ లో రామ మందిరం నిర్మాణం కొరకు సదాశివ నగర్. ఎస్సై రంజిత్ తన వంతు సాయంగా గుడి నిర్మాణం కొరకు ఆర్థిక సాయం అందించారు సదాశివనగర్ ఎస్సై రంజిత్ కి వారి కుటుంబ సభ్యులకు రాముని యొక్క ఆశీర్వాదం మరియు అనుమంతుని యొక్క ఆశీర్వాదం ఉండాలని రాబోయే రోజుల్లో సదాశివనగర్ ఎస్సై రంజిత్ గుడి ప్రారంభం తర్వాత మళ్లీ కూడా తనకు తోచిన కాడికి ఏదో రూపముగా మళ్లీ హెల్ప్ చేస్తామన్నాడు ఎస్సై రంజిత్ రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము రామాలయం కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు. సదాశివనగర్ ఎస్సై రంజిత్ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు



## లక్ష్మాపూర్ గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఎల్లారెడ్డి, ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మొగులయ్య, నాగేష్, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14.** స్థానిక కామారెడ్డి పట్టణంలో పి జె ఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఇస్రోజీవాడి గ్రామంలో ప్లాస్టిక్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్నటువంటి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు కళాశాల చైర్మన్ కే.గురవేందర్ రెడ్డి విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్, రవీందర్ రెడ్డి విచ్చేసి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రంలో గ్రామా కార్యదర్శి కల్పనా, ఏఎంసీ డైరెక్టర్ సుదర్శన్ రావు, ప్రిన్సిపాల్ విజయ్, కుమార్ గౌడ్, హన్మంత రావు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్ రెడ్డి, వెంకటేష్, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్

### ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన ఎన్నో కష్టాలు పడ్డారన్నారు

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 14** కామారెడ్డి 6వ వార్డులో సోమవారం సరంపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ నాయకులు కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గొప్ప ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజ నీతిజ్ఞుడు, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయాన్ని, దేశ సమగ్రతను సాటి చెప్పిన, భారతజాతి ముద్దుబిడ్డ, అంటరానితనం వివక్షలపై, అలుపెరుగని పోరు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.అంబేద్కర్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిచ్చే ఒక అద్భుత గాథ అన్నారు. అసాధారణమైన మేధాశక్తి కలిగిన అంబేద్కర్, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన చదువును కొనసాగించారని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆయన ఎన్నో కష్టాలు పడ్డారన్నారు. బరోడా మహారాజు సాయంతో కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదివి అర్థశాస్త్రం, న్యాయశాస్త్రం, రాజనీతి శాస్త్రాలలో అత్యున్నత డిగ్రీలు పొందారు. ఆయన జ్ఞాన సంపద అపారమైనదన్నారు. అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యులన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాజు, మాజీ సర్పంచ్లు ముల్కరాజు, ఎం నాగయ్య, ఎన్ గంగాధర్, మాజీ ఎంపీటీసీ బాల్ రాజు, నాయకులు కె సాయిలు, బి హనుమాన్లు, ఎం అంజన్ కుమార్, ఎం శ్రీనివాస్, కె గోపాల్, జి శ్రీనివాస్, కె శేఖర్, హెచ్ రాజు, కె రాజు, ఎం స్వామి, ఎం శేఖర్, పి శ్రీనివాస్, ఏ లక్ష్మీపతి, ఎస్ నవీన్, కె సాయిలు, ఎస్ ఆంజనేయులు, జి బాలరాజు, కె అంజి, కె స్వామి రాజు, ఎం రాజేందర్, ఎస్ రాజు, టి సిద్ధ రాములు, పి విట్టల్, కె భాస్కర్, ఎన్ నర్సింలు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## అన్నారంలో అంబేద్కర్ జయంతి

### మాజీ జెడ్పీటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి

**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** అన్నారంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు అన్నారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి వచ్చి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది . డీజే సౌండ్లతో ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్,రెడ్డి నాయక్ రగోతంరెడ్డి, సల్మాన్, గంగ రెడ్డి,ఎల్లం,లక్ష్మణ్, శ్రీధర్, సత్యం,అంబేద్కర్ సంగం నాయకులు,నన్ను రాజు, రాజేందర్ ,శివరాజ్, సుధల రమేష్, ప్రవీణ్, నరేందర్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్14(ప్రజాజ్యోతి):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాగిరెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి, హైమారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్రంలో మోడీ ప్రభుత్వం పని చేస్తుందని, నవ సమాజ స్థాపనకు అంబేద్కర్ ఒక మార్గదర్శకులుగా ఉన్నారని ఆయన ఆశయసాధనలో బిజెపి ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని అన్నారు.అనంతరం మండలంలోని బేజ్గం చెరువు తండాలో నూతనంగా నిర్మించిన సేవాలాల్ –జగదాంబ దేవి ఆలయానికి సందర్శించి ఆలయ అభివృద్ధి కోసం రూ.50 వేలు నగదును అందజేశారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం అందించిన పైడి ఎల్లారెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు హన్మండ్లు,మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు దేవీసింగ్,నాయకులు శ్రీకాంత్ రాజు గోపాల్,భాస్కర్,గణేష్,నారాయణ,సంతోష్ గౌడ్,నరేందర్ రెడ్డి,అనిల్ రెడ్డి సాయిలు,రాజు,విష్ణు,యాదగిరి,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి

**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మన గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబేద్కర్ పోరాటం చేసినటువంటి ఆశయాలను కొనియాడుతూ ప్రతి పౌరుడు అంబేద్కర్ ఆశయ సాధన కొరకు పోరాడాలని కొనియాడారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ యువజన సంఘం పెద్దమనిషి బత్తుల రవి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గురుజాల నారాయణరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇర్ఫాన్ , ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ కొత్తల యాదగిరి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లంకల రాజిరెడ్డి , గ్రామ దేవాదాయ కమిటీ అధ్యక్షులు చాకలి రాజేందర్ , గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు అజ్మీరా బేగం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్నం వసంత రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆల పర్వా రెడ్డి , మాజీ సర్పంచ్ మొగోళ్ల అరవింద్ గౌడ్ , గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, అంబేద్కర్ సంఘ సభ్యులు, సంకీ లింగం, ధనకంటి కుమార్, ఉట్ల యాదగిరి, సంకీరతవ్, బత్తుల రాములు, సంకి సాయిలు, పల్లె నర్సింలు, జంగిటి రాజయ్య, క్యాతం రాములు, సంకి శీను, బత్తుల సతీష్, బత్తుల శివ, సంకి బసవరాజ్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

# లింగంపేట్ సంఘటనకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి

### మాజీ జెడ్పీటిసి పడిగల రాజేశ్వరరావు

**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజనులపై దాడులు చేస్తూ అక్రమంగా అరెస్టు చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడైన అంబేద్కర్ జయంతి నాడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశాంతంగా జరుపుకోనివ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బహుజనులపై విగ్రహం వద్ద దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. అంబేద్కర్ తమ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు కనీసమైన మహనీయుడి జయంతి నాడు కూడా ప్రశాంతత ఉండకుండా బహుజనులపై దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. విగ్రహం వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన నాయకులతో మాట్లాడి అవసరమైతే తొలగించవలసింది పోయి ఒక పార్టీకి కొమ్ముగాసి ఇతర పార్టీల నాయకులను అవమానించడం పోలీస్ అధికారులకు తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం దానిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సదాశివ నగర్ మండల మాజీ జెడ్పీటిసి పడిగెల రాజేశ్వరరావు రామారెడ్డి మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి బీసీ రాష్ట్రనాయకులు ఎల్ ఎస్ యాదవ్ కలాలి సాయ గౌడ్ అతికేల మల్లేష్ యాదవ్ ఎస్కే ముఖిద్ మచ్చ రాజయ్య సిరాజుద్దీన్ కామారెడ్డి అసెంబ్లీ సంక్షేమ సంఘం ఇన్చార్జ్ కొమురయ్య యాదవ్ మద్దికుంట మాజీ ఎంపీటీసీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ పుట్టినరోజు ఆయన భవనం కోసం వినతి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి 14.** జిల్లా కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ భవన్ నిర్మాణము కోసం మూడెకరాల భూమిని కేటాయించాలని కోరుతూ అంబేద్కర్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్ర నాయక్ కు దళిత సంఘాల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు చిట్యాల సాయన్న, బాబాయిలు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం ప్రభుత్వభమిని కేటాయించాలని కోరుచున్నాము అన్నారు. కామారెడ్డి మండలంలోని చిలిచిపోరు గ్రామ శివారులో సర్వేనెం : 116 గతంలో అంబేద్కర్ భవనం కోసం కేటాయించిన భూమిలో కోంతమందికి ఇండ్ల కోసం పట్టా సర్టిపికెట్లు ఇవ్వడం జరిగిందనీ, ఆ యొక్క లబ్దిదారు ప్లాట్లను రియల్సప్టేట్ వారికి అమ్మడం, అట్టి స్థలాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ చేసి ప్లాట్లు అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ భూమి గొడము ఉన్నందున జిల్లా కలెక్టర్ దీనిపై సమగ్ర విచారణ చేసి అంబేద్కర భవనం నిర్మాణం కోసం ప్రభత్వ ఆద్వర్యంలో ఉన్న మూడు ఎకరల స్థలంను కేటాయించలని మా ఎమ్మార్పీఎస్ సంఘం ఆద్వర్యంలో కోరుచున్నాము అన్నారు.

### ఎస్సీ, ఎస్టీ కమీషన్

### ఆదేశాల అమ్ము చేయలీ....

కామారెడ్డి జిల్లాలో ఉన్న ఆయా గాలమాల ఎస్సీ, ఎస్టీ లీపై దాడులుగాని, సాంఘిక బహిష్కరణ గాని, దేవాలయంలో పూజలు చేస్తే అగ్రకులాల వాళ్ళు అడ్డుకోవడంగాని ఇంకా ఇతర రకాల సమస్యలపై మండల తహసిల్దార్, పోలీస్ శాఖ ఎస్సై లు మండలంలో ఉన్న గ్రామాలలో పర్యటించి ప్రతీనెల చివరిరోజున నివేదిక (రిపోర్టు) ను తయారుచేసి ఆర్డీవో, ఎస్పీలకు పంపాలని ఉన్న వారు మాత్రం అలా పంపడం లేదన్నారు. డివిజన్ అధికారులు జిల్లా అధికారులకు ఈ విషయంపై నివేదిక పంపాలి, జిల్లా కలెక్టర్ వీరు ఇచ్చిన నివేదిక ఆధారంగా రిపోర్టు తయారుచేసి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్కు పంపాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఆదేశాలను అమలు చేయాలని మా ఎమ్మార్పీఎస్ సంఘం ఆద్వర్యంలో కోరుచున్నాము అన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం





## జె.జె.సి.పి. బాబూరావు.. రీసెర్చ్ స్కాలర్



**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను కొందరు గవర్నర్లు కావాలి అని ఏళ్ళ తరబడి వాటిని ఆమోదించకుండా పెండింగ్‌లో పెడుతూ కాలయాపన చేస్తుండడం ఇటీవలి కాలంలో హెచ్చు మీరుతూనే ఉంది. ముఖ్యంగా 'తమిళనాడు రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపించిన బిల్లులపై గవర్నర్ ఆర్.ఎన్.రవి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏవిధమైన నిర్ణయాలు తీసుకోకుండా తొక్కిపెడుతున్నాడు' అని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తన విశేషాధికారాలను ఉపయోగించి ఆ పది బిల్లులు ఆమోదం పొందినట్లుగా ఈ ఏప్రిల్ 8 నాడు సృష్టమైన తీర్పుని వెల్లడించిన సుప్రీం కోర్టు ఇటీవల 'రాష్ట్రపతికి సైతం నిర్దిష్ట గడువును విధించడం సంచలనం సృష్టించింది' అని చెప్పవచ్చు. తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జె.బి. పార్దివాలా మరియు జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రాత్మక తీర్పుని వెలువరించడం విశిష్ట ప్రాధాన్యతను సంతరించుకుంది.

### రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం..!

గవర్నర్ బిల్లులను నివేదించిన రోజు నుండి మూడు నెలల్లోగా వాటిపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవాలి అని, ఒకవేళ మూడు నెలలకు మించి ఆలస్యం అయితే ఆ జాప్యానికి గల సహేతుక కారణాలను రాష్ట్రపతి నమోదు చేసి సంబంధిత రాష్ట్రాలకు ఆ విషయాన్ని నివేదించాలి' అని సుప్రీం కోర్టు తీర్పుని వెలువరించడం శుభపరిణామం. రాష్ట్రపతికి ఇలా మూడు నెలల గడువు విధించడం న్యాయ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం.

### ప్రభుత్వం ఆమోదించి పంపించిన బిల్లులపై...!

గవర్నర్ ఆర్. ఎన్.రవి ఏ నిర్ణయం తీసుకోకుండా మూడేళ్లుగా తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధం. శాసనసభ తీర్మానించి పంపించిన బిల్లులను గవర్నర్ గరిష్టంగా నెల రోజులకు మించి పెండింగ్‌లో ఉంచరాదు. మంత్రివర్గ సిఫారసు మేరకు రాష్ట్రపతి పరిశీలనకు పంపాలని భావిస్తే నెల రోజుల్లోనే పంపాలి. ఒకవేళ మంత్రివర్గ సలహాలు, సూచనలకు విరుద్ధంగా సమ్మతిని నిలుపుదల చేయాలి అని గవర్నర్ భావిస్తే ఆ విషయాన్ని తెలుపుతూ గరిష్టంగా మూడు నెలల లోపు బిల్లులను తిప్పి పంపాలి. గవర్నర్ మూడు నెలల కాలపరిమితిని మించిపోతే రాష్ట్ర ప్రభుత్వం మాండమస్ రిట్‌తో సమర్థ కోర్టును ఆశ్రయించవచ్చు. గవర్నర్ తన జాప్యానికి తగిన వివరణ ఇవ్వలేకపోతే రాష్ట్రం కోర్టుల ద్వారా బిల్లుపై త్వరిత నిర్ణయం కోరవచ్చు. పది బిల్లుల విషయంలో గవర్నర్ ఏ రకంగానూ సదుద్దేశ్యంతో వ్యవహరించలేదు. ఆ రకంగా ఆ పది బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టడం ఏకపక్షం. ఈ తరుణంలో 2023 నవంబర్ 18 నాటి నుండి ఆ పది బిల్లులను గవర్నర్ ఆమోదించినట్లుగా పరిగణించాలి' అని ధర్మాసనం సృష్టమైన తీర్పుని వెలువరించడం మూలంగా న్యాయం గెలిచి నిలిచింది అని చెప్పవచ్చు.

### తీర్పు కాపీని సుప్రీం కోర్టు వెబ్సైట్ లోను...!

పొందుపరచగానే తమిళనాడు ప్రభుత్వం గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండానే పది చట్టాలను గెజిట్‌లో నోటిఫై చేయడం చకచకా జరిగిపోయాయి. ఇలా గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన చట్టాల్లో చాలా చట్టాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సంబంధించినవి ఉన్నాయి. గతంలో గవర్నర్ – ఛాన్సలర్‌కు ఉన్న అధికారాలను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేశాయి. ఈ గెజిట్ మూలంగా ఇకపై రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ముఖ్యమంత్రి ఛాన్సలర్ గాను వ్యవహరించనున్నారు. ఇలా గవర్నర్, రాష్ట్రపతి సంతకం లేకుండా సుప్రీంకోర్టు తీర్పుతో అమలులోకి వచ్చిన మొదటి చట్టాలుగా ఈ చట్టాలు దేశంలో సరికొత్త చరిత్రని సృష్టించడం విశిష్ట ప్రాధాన్యతని సంతరించుకున్నాయి. 'డి.ఎం.కె అంటే చరిత్ర సృష్టించడం అని, ఇది దేశంలోని అన్ని రాష్ట్రాల విజయం' అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ వ్యాఖ్యానించడాన్ని 'డి.ఎం.కె ప్రభుత్వం సాధించిన అతి పెద్ద విజయం'గా అభివర్ణించవచ్చు.

### ఏ బిల్లు విషయంలోనూ గవర్నర్లకు వీటో అధికారాలు..!

లేవు. అదే ప్రమాణాన్ని రాష్ట్రపతికి వర్తింపజేయడానికి మాకు ఏవిధమైన కారణాలు కనిపించడం లేవు. రాజ్యాంగం అంతటా కన్పించే ఈ ప్రామాణిక సూత్రానికి రాష్ట్రపతి ఏమాత్రం మినహాయింపు కానేకాదు. అటువంటి అదుపులేని అధికారాలు ఈ రెండు రాజ్యాంగ పదవుల్లో ఏ ఒక్క దానికి ఉండరాదు' అని ధర్మాసనం తన తీర్పులో స్పష్టంగా పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. ఈ రకంగా 'ధర్మాసనం వ్యాఖ్యలు సమతా భావనకు ప్రతీకగా నిలిచాయి' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

### ఒకవేళ ఏదైనా ఒక బిల్లు రాజ్యాంగ విరుద్ధంగా....!

ఉంది అని రాష్ట్రపతి భావిస్తే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా సుప్రీం కోర్టు సలహా తీసుకోవచ్చు. అలాగే గవర్నర్లు పంపే బిల్లులపై నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి ఏవిధమైన చర్య తీసుకోకపోతే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టులను ఆశ్రయించి రాష్ట్రపతికి వ్యతిరేక రిట్ ఆఫ్ మాండమాస్ జారీ చేయాల్సిందిగా కోరుతూ రిట్ పిటిషన్లు దాఖలు చేయవచ్చు. బిల్లులను ఎక్కువకాలం ఆమోదించకుండా పెండింగ్ లో పెడితే న్యాయ సమీక్షలో భాగంగా కోర్టులు ఆ బిల్లుల నిలుపుదలకు గల కారణాలను పరిశీలించవచ్చు' అని ధర్మాసనం చాలా సృష్టంగా పేర్కొనడం గమనించవచ్చు. 'రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్న బిల్లులు, రాష్ట్రపతి ఆమోదం అవసరం ఉన్న బిల్లుల విషయంలో వాటిని శాసనసభలో ప్రవేశపెట్టడానికి ముందే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు చేయాలి. తద్వారా కేంద్ర – రాష్ట్రాల మధ్య ఘర్షణ వాతావరణం తగ్గి రాబోవు అడ్డంకులను కూడా ముందుగానే నిరోధించవచ్చు' అని ధర్మాసనం దూరదృష్టితో వ్యవహరించడం నిజంగా ప్రశంసనీయం.

### గవర్నర్లు బిల్లులను...!

రాష్ట్రపతికి పంపించే విషయంలో రాష్ట్రాలకు ఉన్న శాసన అధికారాలకు ఏమాత్రం విఘాతం కలగకుండా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. గవర్నర్లు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరించాలే తప్ప అధికారంలో ఉన్న ఏ పార్టీకి ఏవిధంగాను విధేయులుగా వ్యవహరించకూడదు. రాష్ట్ర శాసనసభల ఆమోదం పొందిన బిల్లులను ఎటూ తేల్చకుండా వాటి విషయంలో గవర్నర్లు నాన్చివేత ధోరణిని అవలంభించడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి ఆయా గవర్నర్లు కావాలని సమస్యలు సృష్టించకుండా ప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఏవిధమైన సమస్యలు ఉత్పన్న కానేకావు. పైగా ప్రభుత్వాలు కోర్టులకు రావలసిన అవసరం ఎంతమాత్రం ఉండదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువలన ఇకనైనను ఆయా గవర్నర్లు తమ తమ రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామిక దృక్పథంతో రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాల్సిన తక్షణ కర్తవ్యం ఎంతైనా ఉంది. అంతిమంగా బిల్లుల ఆమోదానికి నిర్దిష్ట గడువుని విధించిన ఈ సుప్రీం కోర్టు తీర్పు 'అన్యాయ రాజకీయాలకు సమాధి కడుతూ న్యాయానికి సజీవ మలుపుగా నిలుస్తుంది' అని చెప్పవచ్చు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి

**రామారెడ్డి ఏప్రిల్ 14 (ప్రజా జ్యోతి).** రామారెడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ 134 జయంతి పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పండగ వాతావరణం లో పూలమాలవేసి అంబేద్కర్ సేవలను వారు రచించిన రాజ్యాంగాన్ని గుర్తు చేసుకుంటూ రాబోయే రోజులలో వారి యొక్క ఆశయాల సాధనలో ముందుండాలని ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు రామారెడ్డి ఎస్సై నరేష్, ఎంపీడీవో తిరుపతి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధరాములు, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ లక్ష్మ గౌడ్, శ్యామ్ సుందర్,ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ , లావణ్య, పద్మ ,రాములు, శ్రీధర్ ,లక్ష్మణ్, రాజేందర్, ఆరే రాజయ్య, అబ్బ లింగం,శ్రీశైలం ,స్వరూప, ప్రమీల, లక్ష్మి,దళిత సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొనడం జరిగినది.

